
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 34.7 । కనిష్ఠం 19.6

కామారెడ్డి
జిల్లా వార్తలు
5
గురువారం 20 ఫిబ్రవరి 2025

రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లావాసుల ప్రతిభ

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): 11వ రాష్ట్రస్థాయి యూత్ అండ్ ఆల్ ఏజ్ గ్రూప్ చాంపియన్ షిప్ పోటీలను హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ మైదానంలో నిర్వహించారు. ఈ పోటీల్లో కామారెడ్డి జిల్లాకు చెందిన ఈశ్వర్‌ప్రసాద్ అండర్-20 జావలిన్‌త్రో విభాగంలో గోల్డ్ మెడల్, స్పందన అండర్-18 షాట్‌పుట్ విభాగంలో బ్రాంజ్ మెడల్‌ను సాధించారని అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అనిల్ తెలిపారు.


మంజీరాలో ఇసుక తవ్వకాలు చేస్తున్న దృశ్యం (ఫైల్)

ఇసుక దోపిడీని.. అరికట్టేనా?



- ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలంటూ సీఎం ఆదేశాలు
- ఇప్పటికీ చర్యలు చేపట్టని అధికార యంత్రాంగం
- మంజీరా నుంచే కాకుండా పలు వాగుల్లోంచి అక్రమంగా ఇసుక రవాణా
- ఇసుక అక్రమ రవాణాకు స్థానిక రెవెన్యూ, పోలీసుల అండ ఉందంటూ ఆరోపణలు
- ఇటీవల కాలంలో 25 ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న కేసులు నమోదు
- పుల్కల్, చించోలి మంజీరాలో మాత్రమే స్థానిక అవసరాలకు అనుమతులు

కామారెడ్డి, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని.. అక్రమంగా ఇసుకను తరలించే వారిపై ఉక్కుపాదం మోపాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల రాష్ట్రస్థాయి అధికారులనే కాకుండా ఆయా జిల్లాల కలెక్టర్‌లకు, ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఆదేశాలు జారీ చేసి ఐదు రోజులు అవుతున్నా కామారెడ్డి జిల్లాలో మాత్రం ఇసుక అక్రమ రవాణా కట్టడికి జిల్లా యంత్రాంగం మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయిందనే విమర్శలు వస్తున్నాయి. మంజీరా నది నుంచే కాకుండా పలు వాగుల్లోంచి అక్రమంగా ఇసుక తరలుతునే ఉంది. ఇటీవల మైనింగ్‌శాఖ అక్రమంగా ఇసుక తరలిస్తున్న 25 కేసులు నమోదు చేశారంటే ఇసుక ఏ స్థాయిలో తరలిపోతుందో తెలుస్తోంది. రెవెన్యూ, పోలీసుశాఖల అండదండలతోనే ఈ అక్రమ ఇసుక రవాణా సాగుతుందనేది స్థానిక ప్రజల నుంచే కాకుండా పలు శాఖల అధికారుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో పుల్కల్, చించోలి మంజీరా నదిలో మాత్రమే స్థానిక అవసరాల దృష్ట్యా ఇసుక తవ్వకాలకు అనుమతులు ఉన్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. కానీ అనధికారికంగా ఇసుకాసురులు తరలిస్తూ సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు.

ఇసుక రీచ్‌లలో తనిఖీలు కరువు

జిల్లాలోని బీర్కూర్, బిచ్కుంద మంజీరా నదిలో గతంలో ప్రభుత్వం తరఫున టీఎస్‌ఎండీసీ ఆధ్వర్యంలో 6 ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశారు. ఈ ఇసుక రీచ్‌ల నుంచి గత ప్రభుత్వ హయాంలో లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకాలు జరిగాయి. అయితే ఏడాది కిందట రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఈ రీచ్‌లలో అక్రమాలు జరిగాయని నిర్ధారణ కావడంతో ఆ రీచ్‌లను ప్రభుత్వం మూసివేసింది. అయినప్పటికీ అక్రమ ఇసుక రవాణా మంజీరా నది నుంచి కొనసాగుతునే ఉంది. ప్రభుత్వం ఆయా జిల్లాల్లో ఉన్న ఇసుక రీచ్‌లలో ఉన్నతాధికారులు తనిఖీలు చేయాలని అక్రమంగా ఇసుక తరలకుండా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఆదేశించారు. కానీ జిల్లాలోని ఉన్నతాధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. బాన్సువాడ డివిజన్ పరిధిలో సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ వేసి తనిఖీలు చేపడుతున్నారు. అదేవిధంగా మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో పీరియాడికల్ బృందాలతో పర్యవేక్షిస్తున్నారే తప్ప కఠినమైన ఆంక్షలు అమలు చేయడంలేదనే ఆరోపణలు వస్తున్నాయి.

ప్రస్తుతం జిల్లాలో ఆ రెండు చోట్లనే తవ్వకాలు

జిల్లాలో ఇసుక రీచ్‌లు మూసివేయడంతో కొన్ని రోజులుగా తవ్వకాలు నిలిచిపోయాయి. దీంతో ఇసుక కొరత ఎదురవుతూ వస్తోంది. కనీసం స్థానికంగా ఇళ్ల నిర్మాణాలకే కాకుండా ప్రభుత్వ పనులకు ఇసుక దొరకడం లేదు. దీంతో జిల్లా ఉన్నతాధికారులు మంజీరా నదిలో మైనింగ్‌శాఖ ఆధ్వర్యంలో సర్వే చేయించింది. బీర్కూర్ మండలంలోని చించోలి, మంజీరాలో 55వేల క్యూబిక్ మీటర్లు, బిచ్కుంద మండలంలోని పుల్కల్‌లో 91వేల క్యూబిక్ మీటర్ల ఇసుక మేటలు ఉన్నట్లు గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిక అందించారు. స్థానిక అవసరాలు, అభివృద్ధి పనుల కోసం ఈ రెండు చోట్ల ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇచ్చారు. స్థానికంగా ఉన్న రెవెన్యూ శాఖ అనుమతులతో ఈ రెండు చోట్ల ప్రస్తుతం ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. అయితే ప్రభుత్వ పనుల పేరిట ఇక్కడి నుంచి పెద్ద మొత్తంలోనే ఇసుక అక్రమంగా తరలుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ముడుపులు ఇచ్చిన ఇసుక ట్రాక్టర్‌లను వది లేస్తున్నట్లు ఆరోపణలు

బిచ్కుంద, బీర్కూర్ మంజీరా పరివాహక ప్రాంతంలో రాత్రి వేళల్లో ఇసుక అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ దందా అంతా స్థానికంగా ఉండే రెవెన్యూ, పోలీసు, చోటా మోటా నాయకుల అండతోనే సాగుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఇసుక రీచ్‌లు కొనసాగుతున్న సమయంలో ముడుపులకు అలవాటు పడిన స్థానికంగా ఉండే రెవెన్యూ, పోలీసు సిబ్బంది కొందరు అధికారులు ఇసుక అక్రమ రవాణాకు వత్తాసు పలుకుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అధికారికంగా ఇసుక రీచ్‌లు నడవకపోవడంతో ముడుపులకు అలవాటు పడిన కొందరు అధికారులు, సిబ్బంది ఇసుక అక్రమ రవాణాకు అండగా ఉంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మంజీరాలో ప్రతిరోజూ అక్రమంగా ట్రాక్టర్‌ల ద్వారా ఇసుక తవ్వకాలు జరిపి రవాణా జరుపుతున్న పోలీసు, రెవెన్యూ సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ముడుపులు ఇచ్చిన ఇసుక ట్రాక్టర్‌లను వదిలేస్తున్నారని డబ్బులు ఇవ్వని వాటిని రెవెన్యూ, పోలీసు సిబ్బంది పట్టుకుని సీజ్ చేస్తున్నట్లు స్థానికుల నుంచి విమర్శలు వస్తున్నాయి.





సమావేశంలో మాట్లాడుతున్న న్యాయాధికారి నాగరాణి

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ న్యాయాధికారి, డీఎస్ఎస్ఏ సెక్రెటరీ నాగరాణి అన్నారు. రాజంపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలోని రైతువేదికలో బుధవారం సఖీ కేంద్రం, డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో స్త్రీలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. స్త్రీలు ఎదుర్కొంటున్న గృహహింసను వివరించారు. హింసల నుంచి రక్షణ కల్పించడం కోసమే సఖీ కేంద్రం ఐదు రకాల సేవలను అందిస్తుందని సీనియర్ న్యాయాధికారి, డీఎస్ఎస్ఏ సెక్రెటరీ నాగరాణి అన్నారు. సైకో సోషల్ కౌన్సెలింగ్, న్యాయసేవ సలహాలు, పోలీసు సహకారం, వైద్య సహాయం కూడా అందజేస్తామని వివరించారు. అంతేకాకుండా సమస్య తీవ్రతను బట్టి సమస్య పరిష్కారంలో భాగంగా సఖీ సెంటర్ సహకారం కోరితే ఐదు రోజుల షెల్టర్ ఉంచుకుని వారికి కావాల్సిన వస్తు సదుపాయాలను కల్పిస్తామన్నారు. స్త్రీలకు ఎలాంటి సమస్య ఎదురైనా 181 కి ఫోన్ చేస్తే మీ వద్దకే వాహనం ద్వారా వచ్చి రక్షణ కల్పిస్తారని తెలిపారు. స్త్రీలు, బాలబాలికలు, గర్భ శిశువును ఉద్దేశించి వారికి ఉన్న చట్టాలను తెలిపారు. లింగ నిర్ధారణ చేసి ఆడపిల్ల అని తెలిసుకుని అబార్షన్‌లు చేయిం చుకుంటే అలా ప్రయత్నం చేసిన వారికి, చేసిన డాక్టర్‌కు కుటుంబ సభ్యులు అందరికీ శిక్ష పడుతుందని తెలిపారు. బాల్య వివాహాల నివారణకు 1926 చట్టం ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు ఉంటేనే వివాహాలు జరపాలని లేదంటే అవి బాల్య వివాహాలుగా పరిగణించబడుతాయని తెలిపారు. ఎవరైన బాల్య వివాహాలకు పాల్పడితే 1098కి కాల్‌చేస్తే అందుకు సంబంధించిన అధికారులు ఆ వివాహాలను ఆపుతారని తెలిపారు. అనంతరం సఖీ సెంటర్ పోస్టర్, భేటీ బచావో.. భేటి పడావో పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సఖీ కేంద్రం నిర్వాహకురాలు భారతీ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫరీదా, సీడీపీవో, రాజంపేట ఎస్ఐ పుష్పరాజ్, ఏపీఎం సాయిలు, డిస్ట్రిక్ మహిళా సాధికారిక కోఆర్డినేటర్ శిరీష, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.


విద్యుత్ సబ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కామారెడ్డి పట్టణంలోని కాకతీయ నగర్‌లోని 33/11 కేవీ ఉప కేంద్రంను కలెక్టర్ పరిశీలించారు. విద్యుత్ సరఫరా ఎక్కడి నుంచి వస్తుంది ఎంత మేరకు సరఫరా చేయబడుతుంది. ఒక వేళ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ప్రత్యామ్నాయ చర్యలు ఎలా తీసుకుంటారనే దానిపై ఎస్ఈ శ్రావణ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. 132/33 కేవీ సబ్‌స్టేషన్ కామారెడ్డి నుంచి సరఫరా అవుతుందని, రెండు 5 ఎంబీఏ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లోకి కన్వర్ట్ చేయబడి పలు మార్గాల గుండా విద్యుత్ సరఫరా చేయబ డుతుందని తెలిపారు. అంతకుముందు ఏసీ, డీసీ కంట్రోల్ ప్యానల్‌ను పరిశీలించారు. విద్యుత్ పంపిణీ నుంచి వస్తున్న విద్యుత్ పలు మార్గాల గుండా సరఫరా చేయబడుతున్న వివరాలను ఎస్ఈ కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ కళ్యాణ్ చక్రవర్తి, ఏడీఈ కిరణ్‌చైతన్య, ఏఈ వెంకటేష్, డీఈఎంఆర్‌టీ నాగరాజు, ప్రొటెక్షన్ ఏడీఈ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.


కామారెడ్డి రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న జీఎం అరుణ్‌కుమార్ జైన్

ప్రయాణికులకు ఇబ్బందులు కల్గించొద్దు

- సికింద్రాబాద్- మన్మాడ్ దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ - మన్మాడ్ దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. బుధవారం కామారెడ్డి రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు. ట్రాక్ భద్రత, ట్రాక్ వేగ సామర్థ్యంను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అమృత్ స్టేషన్ కింద జరుగుతున్న పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికులు వేచి ఉండే గదులు, స్టాల్స్, బుకింగ్, లిఫ్ట్ తదితర వాటిని సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రతీ రైలు రెండో ప్లాట్‌ఫాం మీద ఆగుతుండడంతో వికలాంగులు, వృద్ధులు, గర్భవతులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆయన దృష్టికి తీసుకురావడంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రారంభానికి సిద్ధమవుతున్న ఎల్లారెడ్డి బస్టాండ్



- ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నిర్మాణం దాదాపు పూర్తి
- పనులు పూర్తి కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

వివరాలు 7వ పేజీలో..

లక్ష ఉద్యోగాలను భర్తీ చేసేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం!


కామారెడ్డిలో మాట్లాడుతున్న టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, పక్కన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి

- అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించేలా చట్టం తీసుకు వస్తాం
- తస్మాత్ జాగ్రత్త పట్టభద్రుల్లారా.. ఓట్లు అడిగే బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలను నిలదీయండి
- పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్
- ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు

కామారెడ్డి, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి)/కామారెడ్డి టౌన్: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 9 నెలల్లో 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ పట్టభద్రులకు గుర్తు చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న మరో లక్ష ఉద్యోగాలను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కానీ అదే బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో 50వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేకపోయిందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రతీ ఎన్నికల సమయంలో హామీ ఇస్తూ అధికారంలోకి వచ్చారని తీరా ఒక్క ప్రభుత్వం ఉద్యోగం కూడా భర్తీ చేయడం కాదు కదా ఉన్న ఉద్యోగాలను తొలగిస్తూ బీజేపీ నిరుద్యోగులను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. అలాంటి రెండు పార్టీలను నమ్మవద్దని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలపరిచిన నరేందర్‌రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డిలో, బాన్సువాడలో ఎస్ఎన్‌బీ ఫంక్షన్ హాల్‌లో పట్టభద్రుల ఆత్మీయసమ్మేళనాలను నిర్వహించారు. కామారెడ్డి కేంద్రంలోని సత్య కన్వెన్షన్‌లో బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ గత ఎంపీ ఎన్నికల నుంచి బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య లోపాయికారి ఒప్పందాలు కొనసాగుతున్నాయని అన్నారు. బీజేపీ గెలిచిన 8 ఎంపీ స్థానాల్లో బీఆర్ఎస్ నామమాత్ర అభ్యర్థులను బరిలో దింపిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఆ రెండు పార్టీల లోపాయికారి ఒప్పందంలో భాగంగానే బీఆర్ఎస్ అభ్యర్థులను బరిలో దింపలేదన్నారు. కేవలం కాంగ్రెస్ ఓడించాలనే లక్ష్యంతోనే బీజేపీతో బీఆర్ఎస్ చీకటి ఒప్పందాన్ని నడిపిస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ చేసిన అప్పులకు రూ.65వేల కోట్లు వడ్డీనే చెల్లిస్తుందన్నారు. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను అమలులోకి తెచ్చామన్నారు. బీజేపీ దేవుడిపేరిట రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. గత మూడు పర్యాయాలుగా రామ జపంతోనే బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. మత, కుల రాజకీయాలు చేసే బీజేపీని నమ్మవద్దని కోరారు. మోదీ సర్కారు తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో బీజేపీ పాలిత ప్రాంతాలకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించారని తెలంగాణకు మాత్రం గుండుసున్న ఇచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు ఉన్నా నిధులు తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. చేతకాని కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగితే పట్టభద్రులు, ఉపాధ్యాయులు వారిని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. గత 20ఏళ్ల కిందట తెలంగాణను రాకుండా అడ్డుకున్నది ప్రధాని నరేంద్ర మోదీనే అని అన్నారు. కానీ తెలంగాణ ఇస్తే రాష్ట్రంతో పాటు ఆంధ్రలో పార్టీ తీవ్రంగా నష్టపోతుందని తెలిసి కూడా సోనియా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీని ఖచ్చితంగా నెరవేర్చి తీరుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇచ్చిన ఐదు గ్యారెంటీ హామీలను అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులతో ఎలాంటి భేషజాలు లేవని.. అందరి సమష్టి నిర్ణయంతోనే అభివృద్ధి పనులు చేస్తూ సంక్షేమ పథకాలను విజయ వంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, పాలకులపై బీజేపీ, బీఆర్ఎస్‌లు సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నాయని వాటిని ప్రజలు నమ్మవద్దని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి దేశంలోనే చరిత్ర

(మిగతా 8వ పేజీలో)


నగరంలో శివాజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


బోధన్‌లో శివాజీ జయంతి వేడుకల దృశ్యం


పడిగెలలో..

ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

నిజామాబాద్ కల్చరల్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి):ఐక్యత ధర్మాన్ని పాటించిన మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు.శివాజీజన్మదినాన్ని పురస్కరించు కొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు ప్రాంతాల్లో వీహెచ్‌పీ,భజరంగ్‌దళ్,హిందూసంస్థల ఆధ్వర్యంలో ఛత్ర పతి శివాజీ చేసిన చేసినసేవలను నినాదాలతో నగరంలోని పలు వీధుల గుండా ర్యాలీని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని శివాజీనగర్, బోర్గాం (పి), నాందేవ్‌వాడ, రైల్వేస్టేషన్, కోటగల్లి తదితర ప్రాంతాల్లో శివా జీ విగ్రహాల ఎదుట హిందూసంస్థలు ప్రత్యేకపూజలు చేసిపండ్లు, ప్రసాదాలు అందజేశారు.శివాజీ హిందూ రాష్ట్రంకోసం పోరాడిన పోరాటాల ను కొనియాడారు. శివాజీనగర్‌లోని రామకృష్ణ సంస్థ ఆధ్వర్యంలో విద్యా ర్థుల చే ర్యాలీ నిర్వహించి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివా ళులు అర్పించారు

మోపాల్:ఛత్రపతి శివాజీ జయంతి వేడుక లను వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సారం గపూర్‌లోని బస్టాండ్ ఆవరణలో బుధవారం శివాజీచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన అడుగుజాడల్లో యువత నడవాలన్నారు. ఈ కార్యక్ర మంలోనాగేష్,శ్రీనివాస్‌గౌడ్,రాంసింగ్,రవి,నగేష్,అంజి,సాయిరాం పాల్గొన్నారు.

నవీపేట: మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అభంగపట్నం, నవీపేట, కోస్లీ, యంచ, ఫకీరాబాద్, జన్నేపల్లి, నాళేశ్వర్‌లలో శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

రెంజల్: రెంజల్ మండల కేంద్రంతో పాటు తాడ్‌బిలోలి, బోర్గాం, సాటాపూర్, నీలా,దూపల్లి, కందకుర్తి గ్రామాలలో బుధవారం మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివాజీచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, రూపేష్, నవీన్, నాగనాథ్ పటేల్, శ్రీకాంత్,సుమన్, దీపక్, మోహన్, హరీష్, యోగేష్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: శివాజీ మహరాజ్ బాటలో నడుస్తూ యువత హిందుత్వాన్ని కాపాడాలని శివసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పసులోటి గోపికిషన్ అన్నారు. బుధవారం బోధన్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ గంగాధర్ రావు పట్వారీ, శరత్ రెడ్డి, అంకు మహేష్, అంకు దామోదర్, డాక్టర్ సుధాకర్, సంగ్రామ్, హిందు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● హిందు యువత దేశ, ధర్మ రక్షణ కోసం పాటుపడాలి

హిందు యువత దేశ, ధర్మ రక్షణ కోసం పాటుపడాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఇందూర్ విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివకుమార్ అన్నారు. బుధవారం శివాజీ జయంతి సందర్భంగా హిందువాహిని బోధన్ శాఖ ఆధ్వర్యంలో రాకాసిపేట్ హనుమాన్ మందిరం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు యువకులతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏకచక్రపుర కిసాన్ చైర్మన్ సిరవేణి పుష్ప, హిందువాహిని జిల్లా నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్పల్లి: మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మిట్టపల్లి గంగారెడ్డి, చెలిమెల నర్సయ్య, పుప్పాల సుబాష్, గంగాదాసు, గంగారాం, అబ్దుల్‌అమిద్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మాజీఎంపీపీ సారిక హన్మంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మహిపాల్‌యాదవ్, శ్రీనివాస్‌నాయక్, గోపాల్‌నాయక్, రాము, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో కర్క గంగారెడ్డి, మహేష్, గంగాదాసు, గణేష్, రాజశేఖర్, అక్షయ్, తిరుపతి, దేవేందర్, ఇతర పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: మండలంలోని పలు గ్రామాలలో ఛత్రపతి శివాజీ మహరాజ్ 395వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహిం చారు. రామన్నపేట్‌లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటా నికి, వేల్పూర్‌లో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో శివాజీ మహ రాజ్ విగ్రహానికి, పడిగెల, జాన్కంపేట్ శివాజీ యువజన సంఘాల ఆధ్వర్యంలో శివాజీ విగ్రహాలకు, మరికొన్ని గ్రామాల్లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సం ఘం కార్యదర్శి జంబవ చామర్, ఉపాధ్యక్షుడు సుమన్, వినోద్, భూ మేశ్వర్, నారాయణ,ఆయా గ్రామాల సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ:ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు బుధవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. సిరికొండ మండల కేంద్రంలో శివాజీ యువజన సంఘంసభ్యుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వాల్గోట్,రావుట్ల, న్యావనంది, రామడుగు, హుస్సేన్‌నగర్, గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో శివాజీ విగ్రహాలకు, ఘనంగానివాళ్ల అర్పించారు. బైకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో సంతోష్,బాబురావు,గణేశ్,దేగాంసాయన్న,రమేశ్,రాజారెడ్డి పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామంలో పూలే అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీ పస్కనర్సయ్య రాములు, రాజు, ప్రసాద్, జగదీశ్వర్, మహేందర్, మహేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

● అంకాపూర్‌లో..

మండలంలోని అంకాపూర్ గ్రామంలో హిందు సేవసమితి ఆధ్వర్యంలో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో హిందు సేవ సమితి సభ్యులు రాజేందర్, బాజన్న, సంతోష్,క్రాంతి, కిరణ్, రమేష్, చందు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:శివాజీ జయంతిని బుధవారం తెలంగాణ యూనివర్సిటీలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా శివాజీ చిత్రపటానికి ఏబీవీపీ విద్యార్థి నాయకులు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. శివాజీ సేవలను కొనియాడారు. ఈకార్యక్రమం లో ఏబీవీపీ నాయకులు శివా, అమృత్‌చారి, సాయికుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

మోస్రా: ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా పలు హిందూ సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీగా వెళ్లి హిందూ రాజ్యస్థాపన కోసం ఆయన పడిన కష్టాన్ని, శత్రువులను ఎదుర్కొన్న విధానాన్ని హిందూ సంఘాల కార్యకర్తలకు వివరించారు. మోస్రా నుండి తిమ్మాపూర్ వరకు ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ మండలంలోని కొత్తపేట్, మల్కాపూర్, లింగితండా, ముత్తకుంట గ్రామాల హిందూ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మండలంలోని ఆయానాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎడపల్లి:ఎడపల్లి మండల కేంద్రంతోపాటు రాణాకలాన్, జానకంపేట గ్రామాలలో మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి:కేశ్‌పల్లిలో బుధవారం రాత్రి ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని మాజీసర్పంచ్ షైదం మహేశ్వర్, మాజీఎంపీటీసీ గంగాధర్, మాజీఉపసర్పంచ్ బాస్కర్‌గౌడ్, వీడీసీ సభ్యులు, గ్రామస్థులు కలిసి ఆవిష్కరించారు. పడకల్, కలిగోట్, కొలిప్యాక్, అర్గుల్, గ్రామాల్లో శివాజీ విగ్రహాలకు పూలమాలలువేసి జయంతి వేడుకలను నిర్వహించారు.

ముప్కాల్:మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్, శ్రీకాంత్, నరేష్ పాల్గొన్నారు.


ధర్పల్లిలో..


టీయూలో..


మచ్చర్లలో రక్తదానం చేస్తున్న యువకులు


నవీపేటలో..

బాల్కొండ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఏసీపీ


విద్యార్థులకు పలు సూచనలు ఇస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి

ముప్కాల్, ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా బాల్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెండు పోలింగ్ కేంద్రాలను బుధవారం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్‌రెడ్డితనిఖీ చేశారు.నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ ఉమ్మడి జిల్లాలోని శాసన మండలి ఉపాధ్యాయుల పట్టభద్రుల నియోజక వర్గాల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఉన్న మౌలిక వసతుల గురించి అడిగితెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రా ల్లో విద్యుత్‌సరఫరా,ర్యాంప్, మరుగుదొడ్లు కనీస వసతులు కల్పించా లని, ఎలాంటి అవంతరాలకు జరుగకుండా ఎన్నికలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని విద్యా ర్థులను పలకరించారు. పలు సూచనలు చేశారు. వచ్చే పదవ తరగతి పరీ క్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సబ్‌ఇన్స్‌పెక్టర్ నరేష్, మండల బీఆర్‌ఎస్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్‌ను హత్యచేసిన నిందితుడికి రిమాండ్


వివరాలు వెల్లడిస్తున్న సీఐ, ఎస్సైలు

ఏర్గట్ల, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగేంద్రనగర్ గ్రామానికి చెందిన కొండ లక్ష్మీ అనే మహిళను హత్య చేసిన కుంచపు వెంకటేష్ అనే నిందుతుడిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. భీమ్‌గల్ సీఐ సత్యనారాయణ, ఏర్గట్ల ఎస్సై రాము తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 22 తేదీన ఏర్గట్ల పీఎస్‌లో నాగేంద్రనగర్ గ్రామానికి చెందిన కొండ అనూష తన తల్లికొండ లక్ష్మీ కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. నిర్మల్ జిల్లా మామడ మండలం పోన్‌కల్ గ్రామానికి చెందిన కుంచపు వెంకటేష్‌తో కొండ లక్ష్మీ ఇద్దరికి పరిచయం ఉందని తెలిసింది. ఆమెకు కుంచపు వెంకటేష్ మాయ మాటలు చెప్పి మామడకు పిలిపించుకున్నట్లు తేలింది. అక్కడి నుంచి దిమ్మదుర్తి నల్దుర్తిరోడ్డులో ఉన్న అడవిలోకి తీసుకెళ్లి హత్య చేసి, తప్పించుకు తిరుగుతున్న కుంచపు వెంకటేష్‌ను బుధవారం అదుపులోకి తీసుకుని విచారణ చేయగా నిజం ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు భీమ్‌గల్ సీఐ సత్యనారాయణ, ఎస్సై రాములు తెలిపారు.

లక్ష్మీనర్సింహస్వామి సుదర్శన చక్రం ప్రతిష్ఠాపన

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండలం దేగాం గ్రామంలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో బుధవారం లక్ష్మీనర్సింహ స్వామి సుదర్శనచక్రం, అష్టబలి పీఠాలను ప్రతిష్ఠించారు. గతంలో సుదర్శన చక్రం సిమెంట్‌తో చేసినవి ఉండేది. చిన్నజీయర్‌స్వామి ఆదేశాల మేరకు కృష్ణశిలతో తయారు చేయించిన సుదర్శనచక్రాన్ని వేదపండితుల మంత్రోచ్చర ణాల మధ్య ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో బండారి యాదగిరి, గ్రామా భివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బోధన్‌రూరల్,ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పంచాయతీరాజ్ శాఖ ఏఈ లిఖిత బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించారు. ఉపాధి హామీ నిధుల నుండి మొరం రోడ్డు పనులకు 10 లక్షల రూపాయలు, నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి 12లక్షల రూపాయలు మంజూరైనట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులను పరిశీలించడం జరిగిందని, నాణ్యతతో కూడిన పనులను చేపట్టాలని పంచాతీరాజ్ ఏఈ లిఖిత అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు టప్పా సాయిలు మాట్లాడుతూ తమ గ్రామానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్, సంజీవ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

యువతి అదృశ్యం

నవీపేట,ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని దర్యాపూర్‌కు చెందిన రాథోడ్ త్రిష అనే 19సంవత్సరాల యువతి అదృశ్యమైందని ఎస్‌ఐ వినయ్ తెలిపారు. ఇంటర్మీడియట్ చదువుతున్న త్రిష ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఉదయం పని నిమిత్తం బయటకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి చేరుకోలేదని అన్నారు. తల్లి రాథోడ్ మీనాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

గుత్పలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

మాక్లూర్, ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండలం గుత్ప గ్రామంలో రవీంధర్‌గౌడ్ సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.36వేల చెక్కును బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ వినయ్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు చెక్కును అందజేశారు ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు సీఎం రేవంత్ రెడ్డికి, వినయ్‌కుమార్‌కు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గ ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షుడు బాశెట్టి శశికుమార్, మాజీసర్పంచ్ చిన్నయ్య, నాయకుడు భూమేశ్వర్, షైమద్, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో టిఫిన్ సెంటర్‌లకు జరిమానా


జరిమానా విధిస్తున్న కమిషనర్

భీమ్‌గల్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని ప్లాస్టిక్ వాడుతున్న పలు టిఫిన్ సెంటర్‌లను మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ జరిమానాలను విధించారు. బుధవారం టిఫిన్ సెంటర్‌లకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిశుభ్రం పాటించకుండా ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న టిఫిన్ సెంటర్ యాజమానులకు జరిమానాలు విధించారు. పరి శుభ్రత పాటించాలని, ప్లాస్టిక కవర్లను వాడకూడదని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

'చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయండి'

మాక్లూర్, ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటి అమల పర్చాలంటూ నిరసనగా చేస్తున్న ఈనెల 20న చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల అధ్యక్షుడు దేశెట్టి సాయిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, ఈనెల 20న వేలాది మందితో హైదరాబాద్ తరలిరావాలని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ నాయకులు శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, దేశెట్టి రాధ, సరోజన, లత, కోల రాధ, తదితరులు పాల్గొన్నారు.

'గంజాయికి యువత దూరంగా ఉండాలి'

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలో గంజాయి నివారణకు ఆర్మూర్ సీఐ సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం పెట్రోలింగ్ నిర్వహించారు. అనంతరం గ్రామసచివాలయంలో ఆయన మాట్లాడుతూ గంజాయి వల్ల యువత భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గంజాయి, ఇతర మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కెర విజయ్, పంచాయతీ కార్యదర్శి రాజలింగం, సంజీవ్, గంగాధర్, దుబ్బాక సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

ఎడపల్లి, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన మొగుల రమేష్(34) అనే వ్యక్తి అదృశ్యం అయినట్లు ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన మొగుల రమేష్ అనే వ్యక్తి మంగళవారం సాయంత్రం ఇంటి నుండి బయలు దేరి ఇప్పటి వరకు తిరిగి రాలేదని అతని తల్లి రాజమణి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

బోధన్‌రూరల్,ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని బీఎల్‌ఎస్‌ఏ జిల్లా పీఎల్‌వీ పద్మసింగ్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని బాలుర ప్రభుత్వ వసతి గృహాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మౌలిక సదుపాయలతో పాటు పరిశుభ్రతకు కావాల్సిన వసతులు కల్పించాలన్నారు. నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఎల్‌వీ రమణ, సుజాత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

వర్ని,ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం వర్ని మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రకాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వంట సరుకులను పరిశీలించారు. సమయపాలన పాటించాలని సూచించారు.

బోధన్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

బోధన్‌రూరల్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ బుధవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టీయూసీఐ రాష్ట్ర నాయకులు మల్లేష్, ఐఎఫ్‌టీయూ నాయకులు వరదయ్య, సీఐటీయూ నాయకులు శంకర్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం ఏ మాత్రం ప్రజా ఆమోదమైన బడ్జెట్ ప్రవేశపెట్టలేదని, బడా పెట్టుబడిదారుల కార్పొరేటర్ల బడ్జెట్ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలో రైతులు 13 నెలల పాటు రైతాంగం ఢిల్లీలో మోడీతెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడితే ఆ రోజు రైతాంగానికి క్షమాపణ చెప్పిన మోడీ రైతాంగ సంక్షేమంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని తీవ్రంగా విమర్శించారు. కార్మికవర్గాలు పోరాడి అనేక త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వ్యతిరేక నాలుగు కోడ్‌లను తీసుకువచ్చిందని పేర్కొన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడేలా లేదన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలి


మాట్లాడుతున్న కమ్మర్‌పల్లి ఎస్‌ఐ అనిల్‌రెడ్డి

కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 19:(ఆంధ్రజ్యోతి) విద్యార్థులు శ్రద్ధాబుద్ధులతో చదువుతూ ఉన్నత లక్ష్యాల కోసం కృషిచేయాలని కమ్మర్‌పల్లి ఎస్‌ఐ అనిల్ రెడ్డి అన్నారు. బుధవారం కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోని శ్రీభాషిత జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చ్‌నెలలో నిర్వహించూ వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. అంతకు ముందు విద్యార్థిని విద్యార్థులు డీజేపాటలపై అదిరేటి స్టేప్పులు వేశారు. అనంతరం కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏట్నూర్ రాజశేఖర్, డైరెక్టర్‌లు సుంకెట రవి, సిలివేరి సంజీవ్, మలావత్ సంతోష్ కళాశాల అధ్యపకులు సుమన్, సాయన్న, గజానంద్, శ్రీధర్, శ్రీనివాస్, రాజేష్, శ్రుతి, చైతన్య, అల్ఫిన, రియాన తదితరులు పాల్గొన్నారు

ఆర్మూర్‌రూరల్: విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్ది ఉన్నత స్థానంలో నిలిపేది చదువేనని ఎంఈవో రాజగంగారాం అన్నారు. ఆర్మూర్ మండలంలోని ఇస్సాపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. క్రమశిక్షణతో చదివి రాణించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, కృష్ణరెడ్డి, చిన్నారెడ్డి, జగదీశ్వర్, అరుంధతి, కృష్ణచైతన్య, అర్పిత, తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి'


కాంగ్రెస్ కార్యకర్తలతో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

మోస్రా,ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులు మండల కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను కలిసి పార్టీలో జోష్ నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని పార్టీ నాయకులకు సూచించారు.ఈ సందర్భంగా మండల నాయకులు వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలని వినతి

మోస్రా,ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): చందూర్ మండల కేంద్రంలో నిజామాబాద్-బాన్సువాడ ప్రధాన రహదారిపై ఉన్నటువంటి కోనోకార్పస్ చెట్లు తొలగించాలని బుధవారం మండల బీజేపీ నాయకులు మండల పంచాయతీ అభివృద్ధి అధికారి మధురిమకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు విఠల్ మాట్లాడుతూ కోనోకార్పస్ చెట్ల వల్ల ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసే వారికి శ్వాసకోశ వ్యాధులు, చర్మవ్యాధులు తలెత్తుతున్నాయన్నారు. అదే విధంగా వాహనదారులకు కళ్లలో నలుసులు పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

పది విద్యార్థులకు అంతర్గత మార్కుల వెరిఫికేషన్

పెర్కిట్, ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని చీమన్‌పల్లి ట్రైబల్ వేల్ఫేర్ అసోసియేషన్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల వెరిఫికేషన్ నిర్వహించారు. పెర్కిట్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు అంతర్గత మార్కుల మూల్యంకరణ పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సోమ్లా, ఉపాధ్యాయులు డి.లక్ష్మణ్, కె.రాజ్‌కుమార్, ఎం.రాజన్న, సబ్జెక్టుల వారీగా వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మట్టయ్యఫారంలో భేటీ బచావో.. భేటీ పడావో


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి

నవీపేట,ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): మండలంలోని మట్టయ్య ఫారంలో బుధవారం బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళ్ల చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మంగళ గౌరి, శోభ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలోనే అడ్మిషన్‌లు పొందాలి

భీమ్‌గల్‌రూరల్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలు పూర్తి కాగానే ఇంటర్మీడియట్ చదవడానికి ప్రభుత్వ కళాశాలలోనే అడ్మిషన్‌లు తీసుకోవాలని భీమ్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ విద్యార్థులకు సూచించారు. బుధవారం మండలంలోని దేవక్కపేట్, గోనుగోప్పుల, సికింద్రాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు విద్య అవకాశాలపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో అధ్యాపకులు శ్రీనివాస్, సాయికుమార్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఫటా..ఫట్...

గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా

● రాజు, ఎస్సై, పిట్లం



ఆంధ్రజ్యోతి: గంజాయి స్మగ్లర్‌లపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై: గంజాయిపై ప్రత్యేకంగా నిఘు ఏర్పాటు చెశారు. అనుమాన ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని ఉంటున్నారు. గంజాయి స్మగ్లర్‌ను పట్టుకొని బైండోవర్ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పిట్లంలో గంజాయి మత్తులో యువకులు బానిసలు అవుతున్నారనె ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

ఎస్సై: గంజాయి మత్తుకు యువకులు బానిసలు అవుతున్నారనే విషయం తమ దృష్టికి రావడంతో ప్రత్యేకంగా రాత్రి, పగలు ఆయా ప్రాంతాలలో తనిఖీలు చెస్తున్నాం.పట్టు బడిన వారికి బైండోవర్ చెస్తున్నాం..ఎక్కడైనా గంజాయి యువకులు సేవిస్తే పోలీసులకు సమాచారం అందించాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

ఆంధ్రజ్యోతి: రాత్రి వేళలో పిట్లంకు అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు

ఎస్సై: అక్రమ ఇసుక రవాణాను సహించేది లేదు. రాత్రి వేళలో ఎలాంటి అనుమతులు లెకుండా మంజీర ప్రాంతం నుంచి వస్తున్న ఇసుక టాక్టర్‌లను పట్టుకొని కేసులు నమోదు చేశామన్నారు. అక్రమ ఇసుక రవాణాను సహించేది లేదు, ఎంతటి వారినైపా వదిలేది లేదు.

ఆంధ్రజ్యోతి: నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై: ద్విచక్ర వాహన దారులు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే అలాంటి వారి వాహనదారులపై చట్టా రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. త్రిబుల్ రైడింగ్ వాహన దారులపై చర్యలు తీసుకుంటాం, తల్లితండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు, పోలీసుల తనిఖీలలో పట్టుపడితే కేసులు నమోదు చెస్తాం.

ఆంధ్రజ్యోతి: రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎస్సై: వాహనదారులు వాహనాలపై వెళ్లేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకోవాలని సూచించడం జరుగుతుందని, నిబంధనలు పాటించని వాహన దారులపై చర్యలు తీసుకుంటాం. రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

● (ఆంధ్రజ్యోతి,పిట్లం)



అంక్సాపూర్ క్రాస్‌రోడ్డు నుంచి కుకునూర్ వెళ్లే ప్రధాన రహదారిపై ఆరబోసిన తెల్లజొన్నలు



సాహెబ్‌పేట్, జాన్కంపేట్ వెళ్లే రహదారిపై ఆరబోసిన ఎర్రజొన్నలు

ఆంధ్రజ్యోతి పరిశీలన



కుకునూర్ సమీపంలో ఆరబెట్టిన జొన్నలకు అడ్డుగా కర్రలు వేసిన దృశ్యం

రహదారులే కల్లాలు

● ప్రధానరహదారులపై ఎర్రజొన్నలు, తెల్లజొన్నల ధాన్యం ఆరబోత
● వాహనాల రాకపోకలకు ఇబ్బందులు
● పట్టించుకోని అధికారులు

వేల్పూర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఎర్రజొన్నలు, తెల్లజొన్నల పంట చేతికి వచ్చి దీంతో రహదారులపై రైతులు పంటలను ఆరబోయడంతో కల్లాలను తలపిస్తున్నాయి. వేల్పూర్ మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఎర్రజొన్నలు, తెల్లజొన్నల ధాన్యాన్ని ప్రధాన రహదారులతో పాటు గ్రామాల మధ్య ఉన్న రహదారులపై ఎండ బెడుతున్నారు. దీంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని 63వ జాతీయరహదారి ఒడ్డెరకాలనీ క్రాస్ రోడ్డు నుంచి పడిగెల బీదుగా వన్నెల్(బి) వరకు, పచ్చలనడ్కుడ, చేంగల్ శివారు ఉన్న రోడ్లపై ఎర్రజొన్న ధాన్యం ఆరబోశారు. పంటలను ఎండబెట్టడంతో వచ్చేపోయే వాహనదారులకు పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాత్రి వేళల్లో పలు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎర్రజొన్న ఆరబెట్టిన రోడ్ల మీదుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడిపోయి గాయాల పాలైన సంఘటనలు చాలా ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలకు ఆనవాలుగా మారిన ఎర్రజొన్న ధా న్యం ఆరబెట్టిన రోడ్లపై కల్లాలను తొలగించే విధంగా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించాలని వాహనదారులు కోరుతున్నారు. ధాన్యం ఆరబెట్టడంతో రోడ్లపై ఓ వైపు నుంచి వాహనాలు వస్తుంటే మరో వైపు నుంచి ఎదురుగా వాహనం వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ప్రయాణానికి అసౌకర్యం ఏర్పడుతుంది. గ్రామీణ ప్రాంతా ల్లోని సీసీరోడ్లు, బీటీరోడ్లపై పూర్తిగా ఎర్రజొన్న ఆరబెట్టడం వల్ల రాకపోకలకు ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతు న్నారు. రోడ్లపై ఎండబోసిన ఎర్రజొన్న ధాన్యం దూరంగా చెల్లచెదురై చిల్లకుండా ఉండేందుకు కల్లాల చుట్టూ పెద్ద రాళ్లు, కర్ర మొద్దులు, ఎడ్ల బండి చక్రాలను అడ్డుగా పెడుతున్నారు. దీంతో రాత్రి సమయంలో రోడ్లపై కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్‌బీ అధికారులు జోక్యం చేసుకొని ప్రధాన రోడ్లపై ధాన్యం ఆరబెట్టుకునే విధానాన్ని నిషేదించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

● కోటగిరి, పొతంగల్ మండలాల్లో జిల్లా కలెక్టర్ తనిఖీలు

కోటగిరి, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): వైద్యులు సమయపాలన పాటించడంతో పాటు ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఆదేశించారు. కోటగిరి, పొతంగల్ మండలాల్లో బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పొతంగల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ల్యాబ్, రోగులకు అందిస్తున్న వైద్య చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజు ఎంత మంది రోగులు చికిత్సల కోసం ఆసుపత్రికి వస్తున్నారని రిజిస్టర్‌లో పరిశీలించారు. రోగులకు సరిపడా అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి మెరుగైనా వైద్య సేవలు అందుతున్నాయా అని వాకాబు చేశారు. అత్యవసర సమయంలో రోగులను ఎక్కడికి పంపుతున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బోధన్, జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నట్లు వైద్యులు వివరించారు. అనంతరం కోటగిరి మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగుతుండగా సరిపడ ఫ్యాకల్టి ఉన్నారా అని ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకెఉన్నారు. కిచెన్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్‌లను పరిశీలించారు. బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత స్టాక్‌లను పరిశీలించారు. వంటనూనె, పాలు, కోడిగుడ్ల నాణ్యత పరిశీలించిన కలెక్టర్ కాలపరిమితి ముగిసిన వాటిని వంటలో వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించేలా సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మొబిన్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కోటగిరి మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో నూనె ప్యాకెట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

తాగునీటి సరఫరా సక్రమంగా చేయాలి

● సబ్ కలెక్టర్ కిరణ్మయి

బీర్కూర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె బీర్కూర్ మండలంలో పర్యటించారు. మొదట బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానానికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం బీర్కూర్‌కు చేరుకొని గ్రామ శివారులో నాటిన మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీరు పట్టడాన్ని ఆమె పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. అక్కడి నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలకు చేరుకుని పిల్లలతో మాట్లాడారు. పలుసూచనలు చేశారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించి వేసవికాలంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. పలు సూచనలు చేశారు. అదేవిధంగా వివిధ అంశాలపై మండల ప్రత్యేకాధికారి ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీవో, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈల తో చర్చించి తగు సూచనలు చేశారు. ఆమె వెంట మండల ప్రత్యేకాధికారి అనీల్, ఎంపీడీవో భానుప్రకాష్, తహసీల్దార్ లత, ఎంపీవో మహబూబ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.



నీరు పడుతున్న తీరును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

కలియుగ దైవం గోవింద నామస్మరణతో సకల శుభాలు



ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి అని నిత్యం గోవిందా నామస్మరణ జపిస్తే సకల శుభాలు కలుగుతాయని వేద పండితులు అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని శ్రీనివాస్ క్యాంప్‌లో గల శ్రీలక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఆలయ 22వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించబడతాయన్నారు. మొదటి రోజు స్వామి వారి కల్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోవిందా నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకట నారాయణ, గ్రామస్థులు, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితతరులు పాల్గొన్నారు.

ముత్యంపేటలో ముగిసిన ఎల్లమ్మ ఉత్సవాలు

దోమకొండ, ఫిబ్రవరి 19 (ఆంధజ్యోతి): మండలంలోని ముత్యంపేట గ్రామంలో రేణుకాదేవి అమ్మవారి 61వ వార్షికోత్సవం ఉత్సవాలు బుధవారం నాటికి ముగిసాయి.ఈ సందర్భంగా అమ్మవారికి మహిళలు ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా భిక్కనూర్ సీఐ సంపత్ కుమార్, ఎస్సై స్రవంతి ఆధ్వర్యంలో ముత్యంపేటలో పెద్దఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బుధవారం ఆలయం ఆవరణలో చక్కెర తీర్థం కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా సీతలాదేవి మల్లిఖార్జునస్వామి కల్యాణం

లింగంపేట, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శెట్పల్లిసంగారెడ్డిలో బుధవారం రజకుల ఆరాధ్యదైవం సీతలాదేవి మల్లిఖార్జున స్వామిల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతీఇంటి నుంచి బోనం తీసుకుని గ్రామంలో శోభాయాత్రగా ఆలయం వరకు వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తులను కాపాడాలని దేవి దేవతలను వేడుకున్నారు.



శెట్పల్లి సంగారెడ్డిలో సీతలాదేవికి బోనాలు సమర్పిస్తున్న రజకులు

దోసకాయపై శివాజీ చిత్రం

ఫొటో న్యూస్

మద్నూర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని మద్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న బాస బాల్ కిషన్ దోసకాయపై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రం గీసి ఆకట్టుకున్నారు. దీన్ని చూసిన చూపరులు బాస బాల్‌కిషన్‌ను అభినందించారు. గతంలో సైతం ఇతను వినూత్నంగా చిత్రాలు వేసే కళాకారుడిగా గుర్తింపు పొందారు. ఆయన కళను చూసి పలువురు అభినందించారు.



అపరిశుభ్ర వాతావరణంలో యోగా కేంద్రం

● యోగా కోసం ముందుకు రాని గర్భిణులు, స్థానికులు ● పట్టించుకోని అధికారులు

జర దేఖో!!



ఎల్లారెడ్డిలో నిర్మించిన యోగా కేంద్రం



యోగా కేంద్రం వెనుక పందుల స్వైర విహారం

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు ప్రజల ఆరోగ్యాల ప్రయోజనాల కోసం ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసి యోగ కేంద్రాన్ని నిర్మించి, యోగ నేర్పించడానికి యోగా టీచర్ నియమించినప్పటికీ యోగా కేంద్రం పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా దుర్వాసన రావడంతో యువ కేంద్రానికి రావడానికి గర్భిణులు స్థానిక ప్రజలు ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల ఉన్న కేంద్రం చుట్టూ మురికి కాలువలో పందుల స్వైర విహారం, బాత్రూం డోర్ విరిగి పోవడం వంటి సమస్యలు ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి యువ కేంద్రం చుట్టూ పరిశుభ్రత ఉండేవిధంగా చూడాలని అదేవిధంగా బాత్రూం వంటి సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు మాత్రం అటువైపు దృష్టి సాధించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలలు

గాంధారి, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యా బోధన ఉంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగారాం అన్నారు. బుధవారం మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పొతంగల్ కలాన్, పేట్‌సంగెం, చద్మల్‌తండా, గాంధారి, గండివేట్, గౌరారం, లింగంపేట మండలంలోని నల్లమడుగు హైస్కూల్‌లోని విద్యార్థులను కలిసి ఇంటర్‌లో అడ్మిషన్‌లు పొందాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకుంటే మంచి విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్ సదుపాయాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విజయ్‌కుమార్, లక్ష్మణ్, వెంకటస్వామి, శ్రీధర్, రమేష్, సుజాత, అంజలి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యాపకులు

ప్రారంభానికి సిద్ధంగా ఎల్లారెడ్డి బస్టాండ్

● ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నిర్మాణం దాదాపు పూర్తి ● పనులు పూర్తి కావడంతో ప్రయాణికుల హర్షం

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలకు త్వరలో తెర పడనుంది. రెండు సంవత్స రాల క్రితం గత ప్రభుత్వ హయాంలో ఎల్లారెడ్డిలో ఉన్న బస్టాండ్ శిథిలా వ్యవస్థకు చేరడంతో నూతనంగా నిర్మించడానికి నాలుగు కోట్ల రూపా యలతో మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ప్ర భుత్వం మారడంతో నిధులు రాక బస్టాండు నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీంతో ప్ర యాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక చొరవ తీసుకొని బస్టాండ్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిధులు విడుదల చేయాలని కోరారు. దీంతో నిధులు విడుదల కావడంతో అర్ధాంతరం గా నిలిచిపోయిన బస్టాండ్ నిర్మాణ పనులు శరవేగంగా జరిగాయి. పను ల నిర్మాణాలను ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నాణ్యతగా నిర్మించాలని కాంట్రాక్టర్‌కు పలుమార్లు సూచించారు. దీంతో నిర్మాణ పనులు దాదాపు పూర్తి అయ్యాయి.



నిర్మాణం పూర్తయిన మరుగుదొడ్లు

● బస్టాండ్‌లో నూతన హంగులాలతో పనులు

బస్టాండ్ నిర్మాణంతో పాటు చెట్టు కాంపౌండ్ వాల్ 8 దుకాణ సముదాయాలతో పాటు క్యాంటీన్ కంట్రోలర్ రూమ్, మూత్రశాలలు, మరుగు దొడ్లు, ఎలక్ట్రికల్ పనులు పెయింటింగ్ వంటి పనులు పూర్తి అయ్యాయి. సీసీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పూర్తికాగానే వినియోగంలోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలిపారు.



ఎల్లారెడ్డిలో బస్టాండ్ నిర్మాణం

త్వరలోనే ప్రారంభిస్తాం

● మదన్ మోహన్‌రావు, ఎమ్మెల్యే

కేంద్రంలో నిర్మిస్తున్న నూతన బస్టాండ్ నిర్మాణం పనులు నిధులు లేక మధ్యలో అర్ధంతరంగా నిలిచిపోయాయి. ప్రయాణికులకు ఇబ్బంది అవుతుందని నిర్మాణ పనులు పూర్తి కావడానికి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం నుంచి నిధులు విడుదల అయ్యేలా కృషి చేసి నిర్మాణ పనులు దాదాపు పూర్తి అయ్యాయి, బస్టాండ్ లోపల ముందు సీసీ పనులు జరుగుతున్నాయి పూర్తికాగానే ప్రయాణికులకు అందుబాటు లోకి తీసుకువచ్చి సమస్యను పరిష్కరిస్తాం.

దోమకొండలో తల్లీకూతుళ్ల అదృశ్యం


అదృశ్యమైన తల్లీకూతురు (ఫైల్)

దోమకొండ, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): తల్లి కూతుళ్లు అదృశ్యమైన సంఘటన దోమకొండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై డి.స్రవంతి తెలిపిన వివరాల ప్రకారాం.. దోమకొండకు చెందిన నర్రాగుల కళావతి(40), నర్రాగుల భవాని (14)సోమవారం ఉదయం నుంచి కనిపించడం లేదళశస్త్రళశధళఱని తెలిపారు. కుటుంబసభ్యులు బంధువులు, చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చలో విద్యుత్ సౌద కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

భిక్కనూరు, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ నిర్వహించతలపెట్టిన చలో విద్యుత్ సౌద కార్యక్రమాన్ని ఆర్టిజన్‌లు విజయవంతం చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి గంగలస్వామి, జిల్లా వైస్‌చైర్మన్ బత్తుల సతీష్ కోరారు. బుధవారం భిక్కనూరు 132కేవీ సబ్‌స్టేషన్‌లో చలో విద్యుత్‌సౌధ వాల్‌పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించేంత వరకూ ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లాకార్యవర్గ సభ్యులు శివనంద్, ప్రతినిధులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా పాత సిబ్బందిని తీసుకోవాలని వినతి


వినతిపత్రాన్ని అందజేస్తున్న ప్రతినిధులు

భిక్కనూరు, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): చాలా సంవత్సరాలుగా భిక్కనూరు టోల్‌ప్లాజాలో పనిచేసిన తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ బుధవారం టోల్‌ప్లాజా మేనేజర్ ప్రకాష్‌కు భిక్కనూరు టోల్‌ప్లాజా యూని యన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భం గా అధ్యక్షుడు నర్సాగౌడ్ మాట్లాడుతూ టోల్‌ప్లాజాలో కొత్తవారిని కాకుండా పాతవారిని విధుల్లోకి తీసుకోవాలని, కంపెని షరతులకు లోబడి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తమను విధుల్లోంచి తీసివేయడంతో తమ కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మల్లూరులో మీ సేవా దగ్ధం

● రూ. రెండు లక్షల ఆస్తినష్టం


మల్లూరులో దగ్ధమైన మీ సేవా కేంద్రం

నిజాంసాగర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లూరు గ్రామంలో బుధవారం మీసేవా షార్ట్‌సర్క్యూట్ సంభవించి పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో కంప్యూటర్లు రెండు, ల్యాప్‌టాబ్ ఒకటి, లామినేషన్ యంత్రం ఒకటి, పర్నీచర్ జిరాక్స్ మిషన్ పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటనలో రెండులక్షల రూపాయల మేరకు ఆస్తినష్టం వాటినట్లు నిర్వాహకులు షైపాల్ నిజాం సాగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మీసేవా నష్టం అంచనాలను రెవెన్యూ పోలీసులు ఆరా తీస్తున్నారు. మల్లూరులో మీసేవా దగ్ధం కావ డంతో విని యోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

నేడు సాయిబాబా మందిర వార్షికోత్సవం

మద్నూర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ దశమ వార్షికోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రకాష్ తెలిపారు. మందిరంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొని, బాబా వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఉదయం 6 గంటలకు బాబావారి మేలుకొలుపు, కాకడ హారతి, 6.30 గంటలకు బాబావారి దివ్యాభిషేకం, మంగళస్నానం, 10 గంటలకు మందిర ప్రాంగణంలో శ్రీ సాయిబాబా మూలమంత్ర సహస్ర హోమ కార్యక్రమం, మధ్యాహ్నం 12 గంటలకు బాబా వారి మధ్యాహ్నహారతి, 12.30 గంటలకు బాబావారి మహా ప్రసాదం, అన్న ప్రసాదం, సాయంత్రం 6 గంటలకు బాబావారి సంధ్య హారతి, 6.30 గంటలకు మందిర ప్రాంగణంలో బాబా వారి పల్లకిసేవ, భజన కార్యక్రమం ఉంటుందన్నారు.

ఆకట్టుకున్న టీఎల్ఎం మేళా


మేళాను పరిశీలిస్తున్న డీఈవో రాజు

సదాశివనగర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కల్వరాల్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి టీఎల్ఎం మేళాను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేళాను డీఈవో రాజు పరిశీలించారు. విద్యార్థులు తయారుచేసిన పలు ఆర్ట్‌లను పరిశీలించి వారిని అభినందించారు. కార్యక్రమంలో ఏసీజీఈ బలరాం, ఎంఈవో యోసప్, ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర బడ్జెట్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలి'

గాంధారి, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు ఉపయోగంగా లేదని రైతుసంఘం జిల్లా కార్యదర్శి మోతిరాం నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ కార్పొరేట్ల కోసమే తప్ప పేద ప్రజల కోసం కాదని అన్నారు. రైతులకు కార్మికులకు కూలీలకు జీరో బడ్జెట్‌తో ముగించారన్నారు. విలాసవంతమైన వాళ్లకు వాళ్ల వెసులబాటు కోసం బడ్జెట్ కేటాయించారని అన్నారు. కార్యక్రమంలో ప్రకాష్‌నాయక్ పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ జిల్లా క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

కామారెడ్డిటౌన్, ఫిబ్రవరి 19 : కామారెడ్డి జిల్లా టీఎన్‌జీవోస్ క్యాలెండర్, డైరీని బుధవారం హైదరాబాద్‌లోని టీఎన్‌జీవోస్ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలు ఉన్న వారు అమలుచేసే ప్రభుత్వ పథకాలు అన్ని ప్రజలకు చేరువచేసే బాధ్యత ఉద్యోగులపై ఉంటుందని అన్నారు. ఉద్యోగుల హక్కుల కోసం అహర్నిశలు పోరాటం చేస్తున్నామని ఉద్యోగుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకుపోయామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా కోశాధికారి దేవరాజు, ఉపాధ్యక్షులు సాయిలు, శ్రావణ్, రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శులు రమణకుమార్, అబ్దుల్ ఖదీర్, శ్రీకాంత్, అర్బన్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సృజన్, ఎల్లారెడ్డి తాలుకా అధ్యక్షులు మహిపాల్, కోశా ధికారి రవీందర్ పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి ఇద్దరికి తీవ్ర గాయాలు

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాల్తుమ్మెద గ్రామశివారులో బుధవారం సాయంత్రం ప్రధానరహదారిపై బైక్‌పై అదుపు తప్పడంతో బైక్‌పై వెళుతున్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయ పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలప్రకారం.. సంగారెడ్డి జిల్లా హత్నూర గ్రామానికి చెందిన అబ్రహం, వీరేశంగౌడ్‌లు పెద్దగుట్టకు వెళ్లి తిరిగి తమ స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళుతుండగా మాల్తుమ్మెద శివారులో ప్రధానరహదారిపై బైక్ అదుపుతప్పి పడిపోయింది. దీంతో బైక్‌పై వెళుతున్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు


భిక్కనూరులో శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

భిక్కనూరు, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటుగా మండలంలోని ఆయాగ్రామాల్లో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను భజరంగ్‌దళ్, విశ్వహిందు పరిషత్, శ్రీరామదండు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో 44వ జాతీయ రహదారి పక్కన గల శివాజీవిగ్రహంతో పాటుగా ఆయా గ్రామాల్లో ఛత్రపతి శివాజీ చిత్రపటా లకు పూలమాలలు వేశారు. జైభవానీ వీర శివాజీ అంటూ నినాదాలు చేశారు. మండలకేంద్రంలోని శ్రీ సిద్ధరామేశ్వర ఆలయ కమాన్ నుంచి ఛత్రపతి శివాజీ భారీ విగ్రహంతో డీజే సౌండ్స్ మధ్య గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా మండలంలోని ఆయాగ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

దోమకొండ : మండల కేంద్రంలోని పాతబస్టాండ్ చౌరస్తా వద్ద ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. దోమకొండ ఛత్రపతి శివాజీ సేవాదళ్ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు.

తాడ్వాయి : మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని పెట్టుకుని వీధుల గుండా ఊరేగించారు. అనంతరం గ్రామాల్లో ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆర్యక్షత్రియ సంఘ సభ్యులు, గ్రామస్తులున్నారు.

బీర్కూర్ : ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను బుధవారం బీర్కూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గాంధీచౌక్‌లోని హనుమాన్ ఆలయం ఎదుట ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయంత్రం బీర్కూర్‌లో భారీ శోభాయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిటౌన్ : ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీ వద్ద గల శివాజీవిగ్రహానికి బీజేపీ పార్టీ నాయకులు, ఆర్యక్షత్రియ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పట్టణంలోని వీక్లిమార్కెట్ నుంచి దేవునిపల్లి ఆర్యక్షత్రియసంఘం వరకు హిందువాహిని ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. హిందూధర్మంపై జరిగే దాడులను తిప్పికొట్టడానికి సిద్ధం కావాలని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహా బౌద్ధిక్ ప్రముఖ్ నర్రశివకుమార్ అన్నారు. కార్యక్రమంలో హిందువాహినిజిల్లా సంయోజక్ సాయికిరణ్, నగర సంయోజక్ మదన్ తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమం హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు సున్నం సాయిలు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీకి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అరిగే నారాయణ, మేకల రామన్నా, జనుపలి సాయిలు, దూలి అంజయ్య, కర్లం పండరి, జనుపలి రాఘవ, కంది మల్లేశ్, యాదగిరి గౌడ్, సందీప్, మంగలి సాయి, సాయాగౌడ్ పాల్గొన్నారు.

కామారెడ్డిటౌన్ : కామారెడ్డి జిల్లా గ్రంథాలయంలో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ చైర్మన్ మద్దిచంద్రకాంత్‌రెడ్డి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : పట్టణ కేంద్రంలో శివాజీ జయంతి వేడుకలను హిందూ సంఘాల నాయకులు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయంత్రం శివాజీ చిత్ర పటాన్ని ఎల్లారెడ్డి పోచమ్మ ఆలయం నుంచి బస్టాండ్ తహసీల్దార్ కార్యాలయం మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ భజరంగ్‌దళ్, వివిధ హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కామారెడ్డిలోని అశోక్‌నగర్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు


ఉత్సవాలు నిర్వహిస్తున్న నాయకులు

లక్ష ఉద్యోగాలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం

(5వ పేజీ తరువాయి)

సృష్టించిందన్నారు. తెలంగాణలో 56 శాతం బీసీలు ఉన్నట్లు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించేందుకు త్వరలోనే చట్టం తీసుకువస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోనుందన్నారు. అధిక మెజార్టీతో నరేందర్‌రెడ్డిని గెలిపించేందుకు కాంగ్రెస్ శ్రేణులు పట్టభద్రులతో ఓట్లు వేయించే విధంగా క్షేత్రస్థాయిలో పర్యటించి కాంగ్రెస్ పథకాలను వివరించాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల్లో సత్తా చాటాలంటే ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని కాంగ్రెస్ విజయం సాధించేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయదుందుబి మోగించేందుకు దోహద పడుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతీ ఓటు కీలకంగా మారుతుందన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ సొంత జిల్లాలో ఎమ్మెల్సీ అభ్యర్థికి భారీగా ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. క్షేత్రస్థాయిలో క్యాడర్, లీడర్ కష్టపడి పని చేసి కాంగ్రెస్ పథకాలను ఓటర్లకు వివరించి అభ్యర్థి నరేందర్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు.


మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి, పక్కన నరేందర్‌రెడ్డి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల మధ్యే పోటీ

● షబ్బీర్ అలీ, ప్రభుత్వ సలహాదారు



ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల మధ్యే పోటీ ఉందని, మత, కుల రాజకీయాలు చేసే బీజేపీని నమ్మవద్దని పట్టభద్రులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కోరారు. మేధావులైన పట్టభద్రులు ఆలోచించి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే, అభివృద్ధి చేసే కాంగ్రెస్ అభ్యర్థికే ఓటు వేయాలని కోరారు. నిరుద్యోగుల పోరాటంతోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రైవేట్ కళాశాలల బకాయి, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను త్వరలోనే క్లియర్ చేస్తామన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాలి

● మదన్ మోహన్‌రావు, ఎమ్మెల్యే, ఎల్లారెడ్డి



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు కోరారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను, నిరుద్యోగులకు, పట్టభద్రులకు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఓటరు వద్దకు తీసుకెళ్లి వివరించి ఓట్లు వేయించాలని కోరారు. మైక్రో మేనేజ్‌మెంట్ చేసుకుంటూ కాంగ్రెస్ శ్రేణులు అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఉన్న పట్టభద్రుల, ఉపాధ్యాయుల వివరాలు సేకరించి వారికి కాంగ్రెస్ శ్రేణులు ఫోన్‌కాల్ చేసి పథకాలను వివరిస్తూ అభ్యర్థికి ఓటు వేయాలని కోరుతున్నామన్నారు.

సొంత నిధులతో రూ.3 లక్షల బీమా కార్డు ఇస్తా..

● నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు ఓటువేసి గెలిపిస్తే సొంత నిధులతో నిరుద్యోగులకు, పట్టభద్రులకు రూ.3 లక్షల బీమా కార్డులు ఇస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్య లేంటో తనకు ఒక ఉపాధ్యాయుడిగా తెలుసనన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లోని డీఎస్సీ నోటి ఫికేషన్ వేసి ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడంతో పాటు పదోన్నతులు కల్పించిందన్నారు. ఆ పార్టీ నుంచి బరిలో ఉన్న తనను గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్‌షెట్కార్, డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్, కామారెడ్డి మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఇంద్రకరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

● లక్ష్మీకాంతారావు, ఎమ్మెల్యే, జుక్కల్



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను, సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉందని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు అన్నారు. హామీల్లో భాగంగా అధికారంలోకి రాగానే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు త్వరలోనే చట్టం ప్రభుత్వం తీసుకురానుందన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి పట్టభద్రులు ఓట్లు వేసి గెలిపించాలన్నారు.

లింగంపేట ఎస్సైగా వెంకట్‌రావు


సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్సై వెంకట్‌రావు

లింగంపేట, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట ఎస్సైగా వెంకట్‌రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నస్రుల్లాబాద్ ఏఎస్సైగా పనిచేస్తూ ఇటీవల ఎస్సైగా ప్రమోషన్ పొంది లింగంపేట ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. లింగంపేటలో పనిచేసిన ఎస్సైలు అతి తక్కువ కాలంలోనే ఇద్దరు అరుణ్‌కుమార్, సుధాకర్‌లు ఏసీబీకి పట్టుబడడంతో లింగంపేట ఎస్సై పోస్టు నెలరోజులుగా ఖాళీగా ఉంది. అధికారులు వెంకట్‌రావుకు ఇక్కడ పోస్టింగ్ ఇచ్చారు.

నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో

లింగంపేట, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శెట్పల్లిలో ఉపాధిపనులు, నర్సరీలను, కంపోస్ట్ షెడ్‌లను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. నర్సరీలలో మొక్కలపెంపకంపై ఎలాంటి నిర్లక్ష్యం పనికిరాదని ఆయన సూచించారు. ఉపాధి పనులను పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. కంపోస్ట్‌షెడ్‌లను ఉపయోగించుకోవాలని ఆయన జీపీ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీవో మలహరి పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

కూతురిపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి జైలు

కామారెడ్డిటౌన్,ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : కూతురిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో జెర్రి పోతుల దేవరాజుకు 7 సంవత్సరాల కఠిన కారాగారశిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తు మొదటి అదనపు జిల్లా న్యాయాధికారి లాల్‌సింగ్ శ్రీనివాస్‌నాయక్ బుధవారం తీర్పు ఇచ్చారని ఎస్పీ సింధూశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. బీబీపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఒక గ్రామానికి చెందిన 15 ఏళ్ల మైనర్ బాలికను 2024 జనవరి 14న ఇంటి బయట ఆడుకుంటున్న కూతురిని ఇంట్లో ఎవరు లేరని పిలిచి ఆమెపై లైంగిక దాడికి పాల్పడడంతో ఆమె ఏడుస్తు తీవ్ర భయాందోళనకు గురై తల్లికి వివరించిందని తెలిపారు. దీంతో తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టగా సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయాధకారి శిక్షతో పాటు జరిమానా విధించినట్లు తెలిపారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయండి

● ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శుల వినతి


వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు

నిజాంసాగర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీలకు చెల్లించే పెండింగ్ బిల్లులతో పాటు నిధులు విడుదల చేయాలని బుధవారం నిజాంసాగర్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. గత ఏడాది ఆగస్టు నుంచి ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించడం లేదని గ్రామపంచాయతీ నిర్వహణ నిధులు మంజూరు చేయడంలేదని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. చెత్తాచెదారాన్ని సేకరించే ట్రాక్టర్లకు డీజిల్ సైతం లేకపోవడంతో అనేక ఇబ్బందుల పాలవుతున్నామన్నారు. పెట్రోల్ బంకుల యజమాన్లు పెట్రోల్, డీజిల్ ఇవ్వడం లేదని వాళ్ళన్నారు. టీఎస్‌బీ పాస్ ఖాతాను ట్రెజరీకే అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లును గ్రామపంచాయతీ నిధులను మంజూరు చేయకపోతే గ్రామ పంచాయతీ నిర్వహణ మార్చి ఒకటి నుంచి చేయబోమని వారు ఆవేదన చెందారు. కార్యక్రమంలో కార్యదర్శులు తుకారాం భీమ్‌రావు, అంజయ్య, సంతోష్‌కుమార్ తదితరు లున్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న కార్మికసంఘనాయకులు

కామారెడ్డిటౌన్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతం రెండు నెలల ఏరియర్స్, ఐదునెలల పీఎఫ్, ఈఎస్ఐ వెంటనే చెల్లించాలని, మున్సిపల్ కార్మికుల హాజరుపాయింట్లను రెండుచోట్ల పెట్టాలని తెలిపారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికుల ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అనారోగ్య రిత్యా కార్మికులు బదిలీపెట్టి అవకాశం కల్పిం చాలని తెలిపారు. కార్మికులకు 8 గంటల పనిదినం అమలుచేసి వారంకు ఒక లీవ్ ఇవ్వాలని అన్నా రు. మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డి కార్మి కుల వద్దకు వచ్చి నిరసన విరమించాలని తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్ గౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్, రాజనర్సుప్రభు, దీవెన, బుద్ద వ్వ, భూలక్ష్మీ పాల్గొన్నారు.

మద్యానికి బానిసై ఇద్దరి ఆత్మహత్య

మద్నూర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : మద్నూర్ మండలం మారేపల్లి గ్రామానికి చెందిన నగేష్ (38) మద్యానికి బానిసై ఉరివేసుకున్నట్లు ఎస్సై విజయకొండ తెలిపారు. మారేపల్లి గ్రామానికి చెందిన భూతాలే నగేష్, తండ్రి వీరయ్య (38) వృత్తిరీత్యా మేస్త్రీ. కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. దీంతో భార్యతో తరచూ గొడవలు జరుగగా, ఆమె పుట్టింటికి వెళ్లింది. జీవితంపై విరక్తిచెందిన వీరయ్య నైలాన్ తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. అతని భార్య అనిత ఫిర్యాదు చేయగా మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

తాగుడుకు బానిసై మరొకరు..

తాగుడుకు బానిసై సురేష్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై విజయకొండ మంగళవారం తెలిపారు. ఎస్సై, కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం.. హడేకేలూర్‌కు చెందిన సురేష్ (35) వృత్తిరీత్యా మేకలు కాసుకొని బతికేవాడు. గొడవలు జరగడంతో ఐదు సంవత్సరాల క్రితం అతని భార్య తల్లి గారి ఇంటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి తన భార్య రాకపోవడంతో తాగుడుకు బానిసై జీవితంపై విరక్తి చెందాడని స్థానికులు తెలిపారు. ఈనెల 16న ఇంట్లో నుంచి వెళ్లిపోయాడన్నారు. అతని ఆచూకీకోసం కుటుంబసభ్యులు వెతుకుతుండగా మంగళ వారం ఉదయం 11 గంటల సమయంలో సలా బత్‌పూర్ గ్రామ శివారులో గల అవుల్వార్ నాగనాథ్ బోడ బావి వద్ద మృతదేహం కనిపించిందని గ్రామస్తులు పేర్కొన్నారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయకొండ తెలిపారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - క్యాప్టెన్ అమెరికా
ప్రియా 70 - లైలా
ప్రియా 35 - తండేల్

బాన్సువాడ

మహేశ్వరి - సంక్రాంతికి వస్తున్నాం
వెంకటేశ్వర - డాకు మహారాజ్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	110	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

